క్లుప్తంగా

ఇంటర్ ప్రాక్టికల్స్ తనిఖీ



కరివిరాల మోడల్ స్కూల్‌లో పరీక్షలను పరిశీలిస్తున్న లక్ష్మయ్య, వీడీఎస్ ప్రసాద్

నడిగూడెం : మండల పరిధిలోని మోడల్ స్కూల్‌లో జరుగుతున్న ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ప్రాక్టికల్స్‌ను గురువారం డీఈసీ సభ్యుడు జి.లక్ష్మయ్య, జిల్లా స్క్వాడ్ వీడీఎస్ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు వివరాలు తెలుసుకుని, పలు ప్రయోగాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్‌కే.షరీఫ్, అధ్యాపకులు ఉన్నారు.

ఆలయాల నిర్మాణానికి రూ.40 వేల విరాళం



విరాళం అందజేస్తున్న దాతలు

మునగాల : మండలంలోని తాడువాయిలో నూతనంగా నిర్మిస్తున్న గురప్పస్వామి, ఎలమంచమ్మ తల్లి, లింగమంతులస్వామి దేవాలయాల నిర్మాణానికి గ్రామానికి చెందిన కోల వారి కుటుంబసభ్యులు ఎలమంచమ్మ తల్లి యాట కమిటీ తరఫున రూ.40 వేల నగదును విరాళంగా సర్పంచ్ లొడంగి సంజీవకు గురువారం అందజేశారు. కార్యక్రమంలో గురప్ప ఆలయ కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు కోల మల్సూర్, కోల ఉపేందర్, కోల వెంకటేశ్వర్లు, కోల శ్రీరాములు, కోల ఆంజనేయులు, నర్సింగ్ శ్రీను పాల్గొన్నారు.

'పది' విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన



సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంటర్నల్ మార్కులను పరిశీలిస్తున్న బృందం

నడిగూడెం : మండల పరిధిలోని సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను పరిశీలించారు. విద్యా సంవత్సరం ఆరంభం నుంచి ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షలకు సంబంధించిన మార్కుల వివరాలను పరిశీలించారు. కార్యక్రమంలో బృందం ప్రతినిధి డాక్టర్.శరత్‌బాబు, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి, సభ్యులు, పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకు టాలెంట్ టెస్టులు



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ

హుజూర్‌నగర్ : విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు టాలెంట్ టెస్టులు ఎంతగానో ఉపయోగపడతాయని ఎంఈఓ సైదానాయక్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని ఎండీఆర్ హైస్కూల్లో ఆల్ ఇండియా మ్యాథ్స్, సైన్స్ (ఏఐఎంఎస్) టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షకు 532 మంది విద్యార్థులకు గాను 513 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాలెంట్ టెస్టులతో విద్యార్థులకు రీడింగ్, రైటింగ్ స్కిల్స్ మెరుగుపడతాయని చెప్పారు. కాగా ఈ పరీక్ష కోసం ఎండీఆర్ హైస్కూల్ యజమాన్యం విద్యార్థులకు 40 రోజులు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం రాధాదుర్గా, కరస్పాండెంట్ మేరెడ్డి దామోదర్ రెడ్డి, హెచ్‌ఎం భూపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు కెజవెంకటేశ్వరరావు, సీఆర్‌పీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శిపై కలెక్టర్, డీపీఓకు ఫిర్యాదు

మఠంపల్లి : మఠంపల్లి మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి డి.శ్రీకాంత్‌రెడ్డి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాడని, విచారణ జరిపి అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక ఉప సర్పంచ్ జాలకిరణ్.. జిల్లా కలెక్టర్, డీపీఓలకు ఫిర్యాదు చేశారు. గురువారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. గ్రామ కార్యదర్శి గ్రామ పంచాయతీ సమావేశాలకు హాజరుకాకుండా తనతో పాటు సభ్యులకు హాజరు పట్టీలను, అదేవిధంగా చెక్కులను సంతకాల కోసం గ్రామ పంచాయతీ సిబ్బందితో ఇంటికి పంపిస్తున్నారని ఆరోపించారు. ఆదాయ వ్యయాల వివరాలు అడిగితే నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. గ్రామపంచాయతీలో జరుగుతున్న పరిపాలన వ్యవహారాలను సభ్యులకు తెలియపర్చడం లేదన్నారు. కార్యదర్శిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, తన ఆరోపణలు రుజువు కాకపోతే తనపై చర్యలు తీసుకోవచ్చని ఆయన కలెక్టర్, డీపీఓలకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా ఈవిషయమై కార్యదర్శిని వివరణ కోరగా నిబంధనల ప్రకారమే విధులు నిర్వహిస్తున్నానని, ఎలాంటి అక్రమాలకు పాల్పడటం లేదన్నారు.

నామమాత్రంగా 'కంటి వెలుగు'!

- అవగాహన లేని వైద్యసిబ్బంది
- పూర్తిస్థాయిలో అందని వైద్యం
- స్పష్టంగా కనిపించని కళ్లద్దాలు
- అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు



ముకుందాపురంలోని కంటి వెలుగు శిబిరం

మునగాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాల ద్వారా ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం కంటి వెలుగు శిబిరాల్లో అనుభవం లేని వైద్య సిబ్బందితో కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఏదోవిధంగా కాలం వెళ్లదీస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వైద్యులు, వైద్య సిబ్బందికి కంటి పరీక్షలపై సరైన అవగాహన లేకపోవడంతో పూర్తిస్థాయిలో వైద్యం అందించలేక జిల్లా కేంద్రాలకు వెళ్లమని ఉచిత సలహా ఇస్తున్నారని అంటున్నారు. దూరదృష్టి సమస్యతో వచ్చే వారికి దగ్గరి చూపు అద్దాలు ఇస్తున్నారు. దీంతో ఆ అద్దాలు పెట్టుకుంటే దూరపు చూపు కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక సమస్యతో వస్తే మరో సమస్య వచ్చేలా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శిబిరంలో వైద్యులకు అవగాహన లేక వారిచ్చే అద్దాలు సరియైనవో కావో అన్న సందేహపడుతున్నారు. ఇదిలా ఉండగా పూర్తిగా కంటి వైఫల్యం ఉన్నవారికి వైద్యులు ఆపరేషన్ చేయించుకోవాలని సిఫార్సు చేస్తున్నారే తప్ప ఎప్పుడు.. ఎక్కడ చేయించుకోవాలనే విషయాన్ని మాత్రం స్పష్టంగా తెలపడం లేనది అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని కంటి వెలుగు శిబిరాలను ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని వేడుకుంటున్నారు.

ఊహించినంత వైద్యసేవలు లేవు



కంటి వెలుగు కార్యక్రమం ద్వారా మేము ఊహించినంత కంటి వైద్యసేవలు అందడం లేదు. సిబ్బంది తూతూమంత్రంగా పరీక్షలు నిర్వహిస్తూ పబ్బం గడుపుతున్నారే తప్ప ప్రజలకు కావాల్సిన సమాచారం పూర్తిస్థాయిలో ఇవ్వడం లేదు. అవసరమైన పరీక్షలు నిర్వహించి దూరపు చూపు, దగ్గరచూపు లోపం ఉన్నవారికి వేర్వేరుగా కంటి అద్దాలు ఇచ్చి ఆపరేషన్ అవసరమున్న వారికి వీలైనంత త్వరలో ఉచితంగా ఆపరేషన్ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

– రెణబోతు అప్పిరెడ్డి, ముకుందాపురం

దూరపు చూపుకి కళ్లద్దాలు ఇవ్వలేదు



మా గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరంలో నేను పరీక్షలు చేయించుకున్నాను. నాకు గతంలో దగ్గర చూపు, దూరం చూపు సమస్య ఉండేది. వైద్య సిబ్బంది మాత్రం కేవలం దగ్గరచూపు కంటి అద్దాలు మాత్రమే ఇచ్చారు. ఆ అద్దాలను వినియోగిస్తే స్పష్టంగా కనిపించడం లేదు.

– రెణబోతు వెంకటరెడ్డి, ముకుందాపురం

తాగునీటి ఎద్దడి నివారణపై దృష్టి సారించాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పార్వతి

మఠంపల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో తాగు నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టడంతో పాటు ఉపాధి హామీ పథకం జాబు కార్డు కలిగిన కూలీలందరికీ పనులు కల్పించాలని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో తాగు నీటి పైపులైన్ల లీకేజీలకు మరమ్మతులు త్వరితగతిన చేయించాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు సూచించారు. నీటి ఎద్దడి అధికంగా ఉన్న గ్రామాల్లో సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వా ఆదేశానుసారం కూలీలకు తప్పనిసరిగా 100 శాతం ఉపాధి పనులు కల్పించాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, ఏపీఓ ఉమా, ఏఈ శ్రీకాంత్, సర్పంచ్‌లు, అధికారులు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తా



చెరువుతండాలో సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ బుజ్జి మోతీలాల్

పాలకవీడు : మండలంలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తానని జెడ్పీటీసీ మాలోతు బుజ్జి మోతీలాల్ అన్నారు. గురువారం మండలంలోని చెరువుతండా గ్రామంలో రూ.13 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులకు ఎంపీపీ భూక్యా గోపాల్‌తో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీ ఉత్తమ్, జెడ్పీ చైర్ పర్సన్ దీపికాయుగంధర్ సహకారంతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుంచి అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వారి వెంట సర్పంచ్ దేవికృష్ణ, ఎంపీటీసీ విజయ, నాగేశ్వరరావు, నాయకులు శ్రీనునాయక్, కూన్య, మంగ్తా, సైదా వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా సీతారాముల కల్యాణం



కోదాడఅర్బన్ : సీతారాముల వద్ద తలంబ్రాలు పోస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



కోదాడ : స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న చందర్‌రావు, శశీధర్‌రెడ్డి, తదితరులు

కోదాడఅర్బన్ : పట్టణంలోని శ్రీరంగాపురంలో గల శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ 20వ వార్షికోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సీతారాముల శాంతి కల్యాణాన్ని రుత్వికులు కనుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పాల్గొని స్వామివారి వద్ద తలంబ్రాలు పోశారు. అంతకు ముందు మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా ఆంజనేయస్వామి కృపకు పాత్రులై సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అర్చకుడు జొన్నబట్ల వెంకటనాగేంద్రశాస్త్రి బ్రహ్మత్వమున ఆలయ ప్రధాన పురోహితులు ఉండ్రుకొండ శ్రీనివాసాచార్యులు, ప్రవీణాచార్యులు వార్షికోత్సవ క్రతువును నిర్వహించారు. కాగా అన్నదాన కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన క్లోరోఫిల్ ఆర్గానిక్ ఫెస్టిసైడ్స్ కంపెనీ ఏఎస్ ఎం.మట్టపల్లి రమేష్ ఆలయ కమిటీకి 5 క్వింటాళ్ల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవితారాధారెడ్డి, మాజీ సర్పంచ్ పి.సత్యబాబు, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, చంద్రశేఖర్, చిత్తలూరి శివయ్య, ముత్తయ్య, వెంకట నర్సయ్య, వనపర్తి భద్రయ్య, పాటిశెట్టి రాము, తదితరులు పాల్గొన్నారు.

పూజలు నిర్వహించిన నాయకులు

కోదాడ : పట్టణ పరిధిలోని శ్రీరంగాపురంలో గల అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గురువారం సీతారాముల కల్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె.శశీధర్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని బాబు, కోదాడ మాజీ సర్పంచ్ ఏర్నేని కుసుమ, డీసీసీబీ మాజీ చైర్మన్ పాండు రంగారావు, పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు వనపర్తి లక్ష్మీనారాయణలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను వారు ప్రత్యేకంగా అభినందించారు.

కౌసల్యకు నివాళి



నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని తమ్మరకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, పీఏసీఎస్ డైరెక్టర్ కమతం వెంకటయ్య తల్లి కౌసల్య ఇటీవల మృతి చెందారు. గురువారం గ్రామంలో నిర్వహించిన ఆమె దశదిన కర్మకు పలువురు నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండు రంగారావు, కొండల్‌రెడ్డి, లక్ష్మీనారాయణ ఉన్నారు.

ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపు సరికాదు



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్

నేరేడుచర్ల : వ్యవసాయ మోటార్లకు ఉన్న ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలనే ప్రభుత్వ నిర్ణయం సరికాదని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోటార్లకు ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగిస్తే రైతులు రేయింబవళ్లు పొలాల వద్దనే పడిగాపులు కాయాల్సి వస్తుందని అన్నారు. తెలంగాణ రాక ముందు పరిస్థితి ఇలాగే ఉండేదని, ఎంతో మంది రైతులు రాత్రి వేళల్లో పొలాల వద్ద విద్యుదాఘాతంతో, విష పురుగులు కుట్టి చనిపోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. రైతులకు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 12 గంటలు విద్యుత్ సరఫరా చేస్తే సరిపోయేదని, ఆర్భాటాలకు వెళ్లి 24 గంటలు విద్యుత్ ఇస్తామన్న ప్రభుత్వం నేడు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయడం లేదని ఆరోపించారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ నాయుడు, నాయకులు రావుల సత్యం, సింహాద్రి, శ్రీనివాస్ తదితరులున్నారు.

ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం



పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అర్చకులు

గరిడేపల్లి : మండలంలోని లచ్చాతండా, కపుర్యాతండా శివారులో గల మారేమ్మ దేవత, పోతురాజుల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గురువారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా సుప్రభాత సేవ, గణపతి పుజ, పుణ్యాహవాచనం, పంచాగ ప్రాసనం, మండపారాధన, వాస్తు పూజ, వాస్తు హోమం, అవాహిక దేవతా హోమాలు, జలాధివాసం, ప్రభూత బలి, ధాన్య, పుష్ప, రసాధి వాసములు, నీరాజన మంత్ర పుష్పం వంటి కార్యక్రమాలను రాయపోలు శ్రీరామయ్యశర్మ, రాళ్లబండి రాజశేఖరశర్మ, కొంకపాక పవన్‌కుమార్‌శర్మలు మంత్రోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. కాగా శుక్రవారం మారేమ్మ తల్లి, పోతురాజు విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వాంకుడోతు పాండునాయక్, గ్రామపెద్దలు ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ధర్నా



తహసీల్దార్ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

గరిడేపల్లి : నాగార్జునసాగర్ ఆయకట్టుకు నిత్యం నీటిని విడుదల చేయాలని, లక్ష రూపాయల రైతు రుణాన్ని వడ్డీతో సహా చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని ఆరోపించారు. సాగర్ ఎడమ కాలువకు యాసంగిలో వారబంధి పెట్టడం వలన చివరి భూములకు నీరందక పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉందని అన్నారు. సాగర్ డ్యాంలో సమృద్ధిగా నీరు నిల్వ ఉన్నందున ఎడమ కాలువకు ప్రతిరోజు నీరివ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ తిరుపతయ్య, ఆంజనేయులు, మదార్, పంగ సైదులు, తిరుపతయ్య, నబీసాహెబ్, నాగేశ్వర్‌రావు తదితరులున్నారు.

భవిత విద్యాసంస్థలపై విచారణ చేపట్టాలి

సూర్యాపేటటౌన్ : భవిత విద్యాసంస్థలపై విచారణ చేపట్టాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వీరబోయిన లింగయ్యయాదవ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోడ కూలిన సంఘటన జరిగి మూడు రోజులైనా ఒక్క అధికారి కూడా స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. తక్షణమే స్పందించకపోతే నిరాహార దీక్ష చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు బారి అశోక్, తగుళ్ల జనార్దన్, కోళ్ల కరుణాకర్, వికాస్ రాజ్, అశోక్, రామానాయుడు, మధుసూదన్, సాయి, వంశీ పాల్గొన్నారు.

ధ్యానంతో ఒత్తిడి అధిగమించొచ్చు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మండల వైద్యాధికారి పుష్పలత

హుజూర్‌నగర్ : విద్యార్థులు ఒత్తిడిని అధిగమించేందుకు ధ్యానం, యోగా ఎంతగానో ఉపకరిస్తాయని మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మానసిక వత్తిడిని జయించే మార్గాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని అధిగవించడం ద్వారా విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలు సాధిస్తారని చెప్పారు. పరీక్షలకు సిద్ధమవుతోన్న ప్రస్తుత సమయంలో విద్యార్థులు క్రమబద్ధమైన జీవితాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఉదయాన్నే నిద్ర లేవడం, వ్యాయామం, సమయానికి భోజనం, సరైన నిద్ర ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, ఆర్.మాధవి, హెచ్‌ఎం రాధాదుర్గ, పిల్లుట్ల సరిత, స్టాఫ్ నర్స్ వీరమ్మ, ఆశ కార్యకర్తలు నాగమణి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భవ'కు 1200ల దరఖాస్తులు

సూర్యాపేట : ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భవ ఆన్‌లైన్ దరఖాస్తులకు విశేష స్పందన లభిస్తోందని జిల్లా బీఆర్ఎస్ నాయకుడు గండూరి కృపాకర్ తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 45వ వార్డులో ఏర్పాటుచేసిన ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భవ ఆన్‌లైన్ ఉచిత దరఖాస్తు శిబిరం గురువారం మూడవరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. రెండు రోజులుగా ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భవకు సుమారుగా 1200 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. త్వరలో కార్మికుల కోసం ఈశ్రమ్ కార్డు ఆన్‌లైన్ ప్రక్రియ శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్డు ద్వారా కార్మికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. కావున కార్మికులు ఈశ్రమ్ కార్డు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భవకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూకల వెంకట్ రెడ్డి, సయ్యద్ సలీం, గుడిపూడి వెంకటేశ్వరరావు, సూదిని చంద్రశేఖర్ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, తీరటపల్లి సతీష్, బజ్జూరి శ్రీనివాస్, బెజగం ఫణి, ఉల్లి రామాచారి, కుక్కడపు సాలయ్య, భిక్షం, సందీప్, వెంకటేష్, కళ్యాణ్, ఎండీ ఇస్మాయిల్, ఆరోగ్యమిత్ర రమణ, డేటా ఎంట్రీ ఆపరేటర్లు జగదీష్, భూతరాజు మధు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందులు పంపిణీ



మఠంపల్లి : బాడవాతండాలో మేకపిల్లకు మందు తాపిస్తున్న పశువైద్యాధికారి, సర్పంచ్



నేరేడుచర్ల : బురుగులతండాలో గొర్రెకు నట్టల నివారణ మందు తాపిస్తున్న వైద్యాధికారి

మఠంపల్లి : మండలంలోని బాడవాతండా, భీల్యానాయక్‌తండా, జామ్లాతండా, కామంచికుంటతండాలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గురువారం గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను మండల పశువైద్యాధికారి కె.శంకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవాలకు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ధారావత్ గోవిందునాయక్, బానోతు శాంతి, బానోతు అనిత, దారావత్ సునీతా లాలూనాయక్, పశువైద్య సిబ్బంది తదితరులున్నారు.

నేరేడుచర్ల మండలంలో..

నేరేడుచర్ల : మండలంలోని బురుగులతండా, కల్లూరు, సోమారం, పత్తేపురం, మేడారం గ్రామాల్లో పెంచికల్ దిన్న పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గురువారం మూగజీవాలకు ఉచిత నట్టల నివారణ మందులను పంపిణీ చేసినట్లు వైద్యాధికారి రవినాయక్ తెలిపారు. బురుగులతండాలో 431 గొర్రెలు, మేకలు, సోమారంలో 357 గొర్రెలు, మేకలు, కల్లూరులో 105 గొర్రెలు, మేకలు, పత్తేపురంలో 215 గొర్రెలు, మేకలు, మేడారంలో 694 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది నర్సింహాచారి, జావీద్, భాస్కర్, స్వప్న, రామయ్య, గోపాలమిత్రలు రామయ్య, భుజంగరావు, సాయికృష్ణ తదితరులున్నారు.

వెంకట్రాంపురంలో..

గరిడేపల్లి : మండలంలోని వెంకట్రాంపురంలో గురువారం పశువైద్య అధికారులు జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి నాగేంద్ర మాట్లాడుతూ ఈ శిబిరంలో 862 గొర్రెలు, 274 మేకలకు నట్టల నివారణ మందులు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది శేఖర్, హజహర్, రైతులు తదితరులున్నారు.

నర్సింహాపురం రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు



నర్సింహాపురం రోడ్డులో కంకరతో గుంతలు పూడ్చిన అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

మునగాల : మండలంలోని నర్సింహాపురం రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించింది. గత కొన్నేళ్లుగా గుంతలమయంగా మారిన రహదారికి తాత్కలిక మరమ్మతులు చేపట్టడంతో గ్రామ ప్రజలకు ఉపశమనం కలిగింది. జాతీయ రహదారి నుంచి గ్రామానికి సుమారు 1.5 కి.మీ ఉన్న ఈ రహదారి అధ్వానంగా మారడంతో గ్రామస్తులు నానా ఇబ్బందులు పడ్డారు. దీంతో సాక్షి దిన పత్రికలో పలుమార్లు ఈ రోడ్డు దుస్థితిపై కథనాలు ప్రచురించడంతో ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించారు. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తన నిధుల నుంచి రూ.7 లక్షలు మరమ్మతులకు కేటాయించారు. దీంతో రోడ్డుపై కంకరతో గుంతలు పూడ్చి తాత్కాలిక ఉపశమనం కల్పించారు. కాగా రోడ్డు మరమ్మత్తుల కోసం నిధులు కేటాయించి సమస్య పరిష్కారానికి సహకారం చేసిన మల్లయ్య యాదవ్‌కు గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డా.వేమూరి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్వీ కళాశాలలో రక్తదానం

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు గురువారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడారు. రక్తదానం చేయడం వల్ల నూతన రక్తం వస్తుందని తెలిపారు. ప్రిన్సిపాల్ ముత్యాల రాజు, డాక్టర్ ఎస్.నాగేశ్వరరావు, పరమేశ్వరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దృష్టిలోపం నివారణకే 'కంటి వెలుగు'



కంటి పరీక్ష చేయించుకుంటున్న అమర్‌నాథ్‌రెడ్డి

హుజూర్‌నగర్ : దృష్టిలోపం నివారణకే ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్ గుండా ఫణికుమారి అన్నారు. గురువారం పట్టణంలోని 10వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రజల కంటి సమస్యలను తీర్చేలా ప్రభుత్వం అత్యాధునిక టెక్నాలజీతో కంటి వెలుగు నిర్వహిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో కంటి వెలుగు క్యాంపు కోఆర్డినేటర్ ఐ.రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు అమర్‌గౌడ్, దొంతిరెడ్డి పద్మ, కౌన్సిలర్లు కె.శ్రీను, జె.శంభయ్య, ఎం.రాంగోపి, సీహెచ్.సౌజన్య, వి.గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీటిని అందించాలి

సూర్యాపేట రూరల్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించడానికి సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పథకం చేపట్టారని, మిషన్ భగీరథ తాగునీరు ప్రతి ఇంటికీ అందేలా అధికారులు పనిచేయాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ తాగునీటి సమస్యలపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులకు ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ తాగునీరు అందాలన్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ పైప్‌లైన్ కొరతగాని, లీకేజీలు గాని ఉంటే వెంటనే గుర్తించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటికీ సురక్షితమైన మంచినీరు అందించి తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ లక్ష్యాన్ని నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, మిషన్ భగీరథ అధికారులు వెంకటేశ్వర్లు, పాపారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి



చాకిరాలలో మాట్లాడుతున్న నారాయణ

నడిగూడెం : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీజేపీ కోదాడ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని చాకిరాలలో ప్రజా గోస- బీజేపీ భరోసా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలకు మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో బీజేపీ అనంతగిరి మండల అధ్యక్షుడు ఏలేటి వెంకటేశ్వరరెడ్డి, నడిగూడెం మండలం ఉపాధ్యక్షుడు ఎస్‌కే.లతీఫ్, ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, రాంపల్లి చక్రం, బండారు శోభారాణి, చల్లా శ్రీను, చరణ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.